ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 31
సంచిక : 31
పేజీలు : 3
గురువారం, సెప్టెంబర్ 04, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# రామానుజరావు ట్రస్ట్ సేవలు అభినందనీయం

## -డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 3,కోదాడ :** ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రతిభ గల విద్యార్థులకు అమృత రామానుజరావు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండపల్లి శేషు ప్రసాద్, ఆయన సోదరులు రూ.5.50 లక్షల ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వడం, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థిక లేమితో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థుల చదువులకు అమృత రామానుజరావు ట్రస్ట్ చేయూతనిస్తుందన్నారు. ఈ చేయూతను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఆదర్శ సమాజానికి ఉపాధ్యాయులే నిర్దేశకులని, తరగతి గదిలో బోధించే అంశాలతోనే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని, వారు నిబద్ధతతో బోధిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థుల ప్రవర్తనలు చూస్తుంటే ఆందోళన కలుగుతుందని, ఉపాధ్యాయులు మందలించే పరిస్థితి కూడా లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై దాడులు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. తల్లిదండ్రులు తమ హోదా కోసం పిల్లలకు ఏం అడిగినా సౌకర్యాలు కల్పిస్తున్నారని, దీంతో విద్యార్థులు పక్కదారి పడుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. పిల్లల భవిష్యత్‌లో తల్లిదండ్రులదే కీలకపాత్ర అన్నారు. తమ పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. తమ పిల్లలు చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.విశ్రాంత తెలుగు అధ్యాపకులు, కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం చేయడం హర్షనీయమన్నారు. ఆంగ్ల భాష అధ్యాపకుడు, స్వర్గీయ కొండపల్లి రామానుజరావుకు చదువుకునేవారంటే అభిమానమని ఆయన పేరుపై ట్రస్ట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండపల్లి శేషు ప్రసాద్ మాట్లాడుతూ.. 2011 నుండి ఇప్పటివరకు ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించామని, భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు అక్కిరాజు యశ్వంత్, మంత్రి ప్రగడ శ్రీధర్ రావు, మాధవి లత, కొండపల్లి శ్రీరామ్, వేముల వెంకటేశ్వర్లు, కోలా వెంకటేశ్వర్లు, శర్మ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలేరు మార్గాల్లో మారనున్న ఎలైన్‌మెంట్

### - సర్కార్ విజ్ఞప్తిపై రైల్వే శాఖ పరిశీలన
### - ధరలు ఎక్కువగా ఉండటంతో భూసేకరణ కష్టాలు



**టీ మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి, భూ సేకరణలో ఇక్కట్ల నేపథ్యంలో రెండు కొత్త రైలు మార్గాల ఎలైన్?మెంట్?పై రైల్వే శాఖ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. డోర్నకల్?–గద్వాల, డోర్నకల్?–మిర్యాలగూడ ఎలైన్?మెంట్లు మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో ఎస్సారెస్పీ కాలువకు, హైటెన్షన్? లైన్లకు, రాష్ట్ర, జాతీయ రహదారులకు పలుమార్లు భూసేకరణను చేశారు. అక్కడి భూములు సారవంతమైనవి. పైగా ధరలు కూడా ఎక్కువే.ఇక్కడి రైతుల్లో చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారే ఉన్నారని రైల్వేశాఖకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. రెండు రైలు మార్గాలకు ప్రత్యామ్నాయ ఎలైన్?మెంట్?లను సైతం సూచించింది. గద్వాల–సూర్యాపేట–మోతె వరకు యథాతథంగా ఉంచి, మోతె నుంచి మార్పులు చేయాలంది. ఈ రెండింటి ఎలైన్?మెంట్లను మరిపెడ, అబ్బాయిపాలెం మీదుగా ఖరారు చేయాలని ప్రతిపాదనలు పంపింది. ఇలా చేస్తే వెనుకబడిన ప్రాంతాలకు

మిగతా 3లో

# పేదల కలలకు గృహాల శుభారంభం






### - గిరిజన పల్లె వీధుల్లో పండుగ వాతావరణం

**టీ మీడియా, సెప్టెంబర్ 3,చుండ్రుగొండ :** బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్మల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు సాకారంఅయ్యాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

**పేదల ఆనందమే నిజమైన గెలుపు**

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ%రా% “ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం” అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం” అని తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. “ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం” అని స్పష్టం చేశారు.

నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది” అని వ్యాఖ్యానించారు.



# నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

### - సిఐ అశోక్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 3,పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండలంలో ఏర్పాటుచేసిన గణనాథుల నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సి ఐ జి అశోక్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం ఆయన ఉత్సవకమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారునిమజ్జన శోభాయాత్రలో మద్యం సేవించరాదని,డి జె లు పెట్టి ప్రజలకు అంతరాయం కలిగించొద్దని, పరస్పర సహకారంతో మెలగాలని, ఇలాంటి వివాదాలు లేకుండా శోభాయాత్రలు నిర్వహించాలని,నిరంతర పోలీస్ నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య



**టీ మీడియా, సెప్టెంబర్ 3,కొత్తగూడెం** :మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పంజాబ్ గడ్డకు చెందిన మైలారం జై కుమార్ (23) బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మూడేండ్ల క్రితం జై కుమార్ హైదరాబాద్‌కు చెందిన అఖిల భార్గవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. రెండేళ్ల పాటు ఖమ్మంలో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఏడాది క్రితం హైదరాబాద్‌లో ఉన్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లిన అఖిల భార్గవి జై కుమార్ పై వరకట్న వేధింపుల కేసు పెట్టింది. రెండు నెలల క్రితం కోర్టుకు వచ్చి తనకు జై కుమార్ వద్దని చెప్పింది. దీంతో మనస్థాపానికి గురైన జై కుమార్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి మైలారం ప్రసాద్ తెలిపాడు. ఈ మేరకు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన- సింగరేణి ఎంపీఓ

**టీ మీడియా, సెప్టెంబర్ 03, సింగరేణి ( కారేపల్లి):**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సింగరేణి మండల పంచాయతీ అధికారి ఎం. రవీంద్ర ప్రసాద్ శుక్రవారం కారేపల్లి లోని మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థుల సంక్షేమం, వసతుల మెరుగుదలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టారు. సందర్శనలో భాగంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు వివరాలు, నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. వంటశాల, స్టాక్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యత, వాడుకలో ఉన్న సరుకుల పరిశుభ్రతను పరిశీలించారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహారం రుచి, నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ తాగునీటి ట్యాంకును పరిశీలించి శుభ్రత లోపాలను గుర్తించారు. విద్యార్థులకు సరఫరా చేసే నీరు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఎం. రవీంద్ర ప్రసాద్, వెంటనే శానిటేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. మలినాలు, చెత్త కుప్పలు, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, సురక్షిత వాతావరణం పాఠశాల నిర్వాహకుల ప్రధాన బాధ్యత అని గుర్తుచేసిన ఆయన, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని అవసరమైన చర్యలు సమయానికి అమలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు, పాఠశాల సిబ్బంది, వంటశాల కార్మికులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యాలు, ఆహార నాణ్యత, వసతుల మెరుగుదలపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

### ప్రారంభించిన ఎస్సై నవిత

**టీ మీడియా, సెప్టెంబర్ 03, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లిలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కారేపల్లి ఎస్సై సాయికిన్నీ నవిత ప్రారంభించారు. పెద్దమ్మగడ్డ గణేష్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఉత్సవ కమిటీ అన్నదానాన్ని నిర్వహిం‌చింది. అన్నదానాలకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆర్ధిక సాయం చేశారు. ఈసందర్భంగా ఎస్సై నవిత మాట్లాడుతూ ఉత్సవాలు ఐక్యత బావాన్ని పెంపోందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో చేగువేరా యూత్ అధ్యక్షులు గంగరబోయిన మురళి(సిద్దు) కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, పాల్గొన్నారు.

# కారుణ్య వారసులకు గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు

### -సింగరేణి యాజమాన్యం



**టీ మీడియా, సెప్టెంబర్ 3,కొత్తగూడెం :**
గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది.గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్‌గా మాత్రమే పనిచేసే అవకాశం ఉండేది. అయితే 2009లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా (మైనింగ్/ మెకానికల్ /ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్/ఫిట్టర్/వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్క్ ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్క్ పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

**ఇదీ నేపథ్యం..**

ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సబంధిత అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించింది. దీనిపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుకు అర్హత కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని, పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.




## జీపీ వర్కర్ల ధర్నా

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**టీ మీడియా, సెప్టెంబర్ 03, సింగరేణి (కారేపల్లి) :**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు దశలవారి ఆందోళన, సమ్మె సందర్భంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వర్తించే పీఎఫ్, ఈఎస్ఐ, భీమా వంటి సౌకర్యాలు కల్పించక పోవటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్మికుల శ్రమను దోచుకోవటానికి మల్టీపర్పస్ విధానాన్ని, పని గంటల పెంపును తీసుకవచ్చిందన్నారు. వేతనాలు అందక కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు.అనంతరం ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగేశ్వరరావు, ఎస్కె హుస్సేన్, నాయకులు బాలయ్య, జి.శ్రీను, గౌతమ్, హాట్కర్ మంగీలాల్, హేమ్‌చంద్, ఆదెర్ల శ్రీను, నంద, వజ్జా భాస్కర్,చల్లా నాగేష్, కొమరయ్య పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు మాజీ సర్పంచ్

## రూ.25 వేలు వితరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 3, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయితీలోని గణేష్ మండపాలకు మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్-ఉమారాణి దంపతులు బుధవారం రూ. 25వేల ఆర్ధిక సాయం అందజేశారు.గ్రామ పంచాయతీలోని మాదారం ఎస్టీ కాలనీ గణేష్ మండపానికి రూ. 10 వేలు, ఎస్టీ బంజార కాలనీకి రూ. 3016, బీసీ కాలనీ%-%1,2 లకు రూ. 2016 చొప్పున, గోవిందుతండా గ్రామంలోని మండపాలకు రూ. 8వేలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ర శీను, సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, కిసాన్ కిల్ జిల్లా కార్యదర్శి మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు కిలారి అప్పారావు, కాసాని లక్ష్మీనారాయణ, బట్టు సంగయ్య, ఎస్‌కె.బందేలి, పోతనబోయినా రవి, కావేటి నాగేశ్వరరావు, అజ్మీర మోతిలాల్, మూడు భాను, బీ.రవి, భోగి భద్రయ్య, రావుల నాగయ్య, బట్టు నరసయ్య, బానోత్ శ్యామల, దుప్పటి గోవిందు, పోతనబోయిన సహదేవ్, పావురాలు శేషుబాబు, కావేటి రాములు, పూణే ఎర్రయ్య పూణేం నరసింహారావు, చీమల శీను, మునీందర్, గణేష్, సంజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పంటల సాగును నమోదు చేసుకోవాలి

**టీ మీడియా సెప్టెంబర్ 3 కామేపల్లి:**
సాగు చేసిన పంటలను రైతులు వ్యవసాయ శాఖ వద్ద నమోదు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి తారా దేవి అన్నారు. కొండాయిగూడెం క్లస్టర్ లోని పంట నమోదు కార్యక్రమాన్ని బుధవారం నాడు ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతాంగం సాగు చేసిన పంటల వివరాలను ఈ నెల 28 నుంచి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వారి పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ఏడాది డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు. పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున రైతులందరూపంటనమోదుచేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు అక్టోబర్ 25 లోపు చేయించుకోవాలని పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ రైతు రమేష్ పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద అన్నదానం

**టి మీడియా, సెప్టెంబర్ 3, పినపాక ప్రతినిధి:**
విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలోని చెవిటి గూడెంలో, మొండికుంటలో, మల్లెల మడుగులో, సవళ్ళ గూడెంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, సీఐ జి అశోక్ రెడ్డి హాజరయ్యారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించారు. మల్లెల మడుగు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సి ఐ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద అన్నదానం

**సిఐను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు**

**టి మీడియా, సెప్టెంబర్ 3, పినపాక ప్రతినిధి:** విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలోని చెవిటి గూడెంలో, మొండికుంటలో, మల్లెల మడుగులో, సవళ్ళ గూడెంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, సీఐ జి అశోక్ రెడ్డి హాజరయ్యారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించారు. మల్లెల మడుగు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సి ఐ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై అవగాహన

**టీ మీడియా, సెప్టెంబర్ 3, కొణిజర్ల** :గ్రామ ప్రజల్లో సౌరశక్తి వినియోగం పై (మోడల్ సోలార్) అవగాహన కార్యక్రమాన్ని బుధవారం తనికెళ్ళ కొణిజర్ల గ్రామాలలో నిర్వహించారు. పెద్దగోపతి సబ్ స్టేషన్, కొణిజర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సోలార్ వినియోగ అవగాహన కార్యక్రమంలో ఏడిఏ తిలక్, జిల్లా మేనేజర్ రెడ్ కో అజయ్ కుమార్ పాల్గొని సోలార్ ఏర్పాటు చేసుకోవడంలో కలిగే లాభాలను,లబ్ధి పొందే విధానాల గురించి వివరించారు.మోడల్ సోలార్ విలేజ్ స్కీ%శీ% కింద ఎవరైనా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని,రాయితీ కూడా వస్తుందని తెలిపారు.ఈఅవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న సందేహాన్ని నివృతం చేశారు.ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో ఏఈలు రాయల సురేష్,కాశిమల్ల రాజరత్నం ఆధ్వర్యంలో మోడల్ సోలార్ విలేజ్ స్కీం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరు రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాయల పుల్లయ్య,మోషే విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి గనులను సందర్శించిన రైల్వే మేనేజర్

**టి మీడియా, సెప్టెంబర్ 3,పినపాక ప్రతినిధి:**
రైల్వే డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ శిఫాలి కుమార్ బుధవారం సింగరేణి జీఎం దుర్గం రామచందర్ తో కలసి మణుగూరు లోని కెపిహెచ్ పి, కే పి యు జి అండర్ గ్రౌండ్ గనులను సందర్శించారు. ఆమె మణుగూరు మొదటిసారి విచ్చేసినందున సింగరేణి అధికారులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొగ్గు గనుల నుండి కెపిఎచ్ పి కి బెల్టు ద్వారా బంకర్లలో పడడం, అక్కడినుండి వేగన్లలో అతి తక్కువ సమయంలో లోడ్ అయ్యే అత్యాధునిక సాంకేతిక ప్రక్రియను ఆసక్తిగా తిలకించారు. బొగ్గు నాణ్యతకు పాటిస్తున్న పద్ధతుల గురించి, బీటీపీఎస్ కు రైలు మార్గం ద్వారా బొగ్గు రవాణాకు సంబంధించి రైల్వే ట్రాక్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా రైల్వే ఆఫీసర్ రాజేంద్ర బాబు, కే పి యు జి ప్రాజెక్టు అధికారి వీరభద్రరావు, డీజీఎం ( కెపిహెచ్ పి) మదన్ నాయక్, ఏపీ యూజీ మేనేజర్ నరసింహారావు పాల్గొన్నారు.

# 15న జరిగే ప్రజానాట్యమండలి మండల మహాసభ

### - డివిజన్ అధ్యక్షులు ఖండే సత్యం



**టి మీడియా,సెప్టెంబర్ 3,పెనుబల్లి(ఖమ్మం):** మండలం లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం మర్రి రజిని అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కండే సత్యం మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కార్డులు పింఛన్ మరియు హక్కులు కాపాడుటం కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈనెల 15వ తేదీన పెనుబల్లి ప్రజానాట్యమండలి మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర వహించారన్నారు జనంలో ఉండి జనానికి ఎప్పుడూ నిత్యం నూతనంగా విరజిల్లేది జానపదం అటువంటి మన జానపదుల ఓట నుండి జాలువారిన ప్రజా కళల్ని బ్రతికించుకుందాం ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శి సనందన్ రావు మాట్లాడుతూ అనేక తరాల నుండి వచ్చిన జానపద కళాకార వారసత్వాన్ని సగరువంగా సమూనోత్వంగా కొనసాగిస్తూ వన్నె తీసుకుని ప్రజా కళాలకు ఆధారన తగ్గుతుంటే ఎందరో కళాకారుల జీవితాలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనల్ని పట్టించుకోవడం లేదన్నారు అందుకే మన సమస్యలపై ప్రశ్నించడం పోరాటం మన హక్కు ప్రజల చైతన్య పరచడం మన బాధ్యత భవిష్యత్ తరాలకు మహోన్నతమైన మన జానపద కళా సంపదను అందిద్దాం కళాకారులారా మనం కళాకారుల సమాజానికి ఎంతో సేవ చేస్తున్నప్పటికీ మనకు ఒక గుర్తింపు లేక పింఛను లేక తింటానికి తిండి లేక అనేక ఇబ్బందులకు పడుతున్న కళాకారులు ఎందరో ఉన్నారు వారందరి కోసం మన కళాకారుల హక్కుల పోరాటం కోసం మన ప్రజానాట్యమండలి పెనుబలి వారిచే కళాకారుల వేదిక కొత్తగూడెం రోడ్డులో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో నిర్వహించబడును కావున కళాకారులందరూ మేధావులు అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ బాధ్యులు మరియు మండల బాధ్యులు పరిగడుపు రాములు బల్లి అబ్రహం కృష్ణవేణి యశోద తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

## శీర్షిక: ఉపాధ్యాయుడు అంటే



1) బ్రహ్మ విష్ణు ఈశ బహు రూపు లు గురువు
విశ్వ మంత నిండి విశదపరచు
గురువు గొప్పదనము గుర్తెరింగిననాడు
మానవాళి పొందుమహితసుఖము
2) వృత్తి ధర్మ మొకటి.భుక్తిధర్మమొకటి
ఇరుగుపొరుగు వారు యిష్టపడగ
అన్ని ధర్మ ములను అలవోకపాటించు
మనసు నెరిగిమసలు మంచి గురువు
3) ప్రశ్న వేయు నేర్పు పసివార్కినేర్పాలి
ప్రశ్న వల్ల మంచిఫలితముండు
ఎందుకెప్పుడెట్లుఏమిటీ దేనికీ?
గురువు వల్ల ప్ర శ్నగుట్టుదెలియు
4) పిన్నవారినైనప్రేమతోపిలుచుచూ
శుద్ధమాటచెప్పిబుద్ధిమార్చుజి
గగనమంతకీర్తి.గర్వమేలేకుండు
నట్టి తల్లి సమము ఆదిగురువు
5) బాధ్యతెరుగకుండబడియందుగురువులు
గంటకొట్టువరకుగడుపువారు
తనకు చెప్పరాకతప్పించుకోజూచు
బాధగురువువల్లబోధకల్లజి

**రచయిత పేరు: కోట పెంటయ్య విశ్రాంత భాషోపాధ్యాయులు కారేపల్లి ఖమ్మం జిల్లా**
**చరవాణి: 9014977041**
**హామీపత్రము: ఇది నా స్వంత రచన అని హామీ ఇస్తున్నాను**




## లంబాడీలపై కుట్రకు సీఎం ఫుల్‌స్టాప్ పెట్టాలి

**-లేదంటే పాలేరు నుండి బస్సు యాత్ర చేస్తాం**

**-బంజారా అడ్వకేట్ జెఏసి**

**టి మీడియా,సెప్టెంబర్ 3,ఖమ్మం:**
రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉద్యోగాలు కల్పించిన జిఓ 3ని కొట్టివేసినప్పుడు ఆదివాసీ ఎంఎల్ఏలెవ్వరూ నోరుమెదపలేదన్నారు. ఇప్పుడు మాత్రం గిరిజనుల మాత్రం విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వెంటనే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, ధరావత్ వినయ్ పాల్గొన్నారు.

# పాలేరు మార్గల్లో మారనున్న



కనెక్టివిటీ వస్తుందని అందులో పేర్కొంది.

**డోర్నకల్?-గద్వాల మార్గం**
మోతె తర్వాత కొత్తగూడెం–పాలేరు–చేగొమ్మ, అరెకోడు–డోర్నకల్? వరకు రైల్వేశాఖ ప్రతిపాదించగా, దీన్ని గుండెపూడి–మరిపెడ–అబ్బాయిపాలెం–మన్నెగూడెం–డోర్నకల్? మార్గంలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు చేసింది.

**డోర్నకల్?-మిర్యాలగూడ మార్గం**
**డోర్నకల్?**-మద్దివారిగూడెం–కంచిరాజుగూడెం–కూసుమంచి–నేలకొండపల్లి–కోదాడ–మిర్యాలగూడ మార్గాలన్ని రైల్వే శాఖ ప్రతిపాదించింది. ఈ లైన్?ను మార్చి డోర్నకల్?–మన్నెగూడెం–అబ్బాయిపాలెం–మరిపెడ–గుండెపూడి–మోతె–కోదాడ–మిర్యాలగూడ మార్గాన్ని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైల్వేశాఖకు తెలిపింది.

**పరిశ్రమలు, పర్యాటక ప్రదేశాలు**
రైల్వేశాఖ ప్రతిపాదించిన మార్గంలో స్తంభాద్రి అర్బన్? డెవలప్?మెంట్? అథారిటీ ప్రాంతం ఉంది. దీనితో పాటు గ్రానైట్?, చక్కెర కర్మాగారాలు, అతిపెద్ద బుద్ధ విగ్రం ఉన్న నేలకొండపల్లి, సైబీరియన్? వలస పక్షులు వచ్చే ప్రాంతం, పాలేరు రిజర్వాయర్? ఉన్నాయి. మరోవైపు వ్యవసాయ భూములు కావడంతో ధరలు కూడా అధికంగా ఉంటూ సేకరణకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. మహబూబాబాద్? ఎంపీ సైతం తమ నియోజకవర్గంలోని మరిపెడ మీదుగా ఈ రైలు ప్రాజెక్టులను చేపట్టాలని లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఒరిజినల్? ఎలైన్?మెంట్?ను పక్కన పెట్టాలని రైల్వేశాఖ నిర్ణయించినట్లు సమాచారం. ప్రారంభ స్థానాన్ని సైతం డోర్నకల్? నుంచి కాకుండా అక్కడికి దగ్గరలో ఉన్న పాపట్?పల్లికి మార్చే ప్రతిపాదనపైనా చర్చలు నడుస్తున్నాయి.

**నాలుగు లైన్ల అంతర్రాష్ట్ర రైలు మార్గం :** రాష్ట్రంలో మొదటిసారిగా నాలుగు లైన్ల అంతర్రాష్ట్ర రైలు మార్గం నిర్మాణం జరగనుంది. సికింద్రాబాద్?(సనత్?నగర్?)–వాడి మధ్య మల్టీ ట్రాకింగ్? నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్? సిగ్నల్? కూడా ఇచ్చింది. ఇందుకు రూ.5,102 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొంది. ఐదేళ్ల కాలవ్యవధిలో నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రాజెక్టుకు 2026 కేంద్ర బడ్జెట్?లో నిధులు కేటాయించనున్నారు. ప్రస్తుతానికి అయితే ఈ మార్గంలో డబుల్? ట్రాక్? ఉంది. ఈ నిర్మాణమే పూర్తి అయితే తెలంగాణ నుంచి ముంబయి వైపు రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఈ మార్గంలో మరిన్ని కొత్త రైళ్లు నడిపేందుకు ఆస్కారం కూడా ఉంది. ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రాంతాలకు రైల్వే లైన్లు లేవు. ఈ సమస్య నాటి నుంచి కూడా వస్తుంది. రైల్వేశాఖ ఈ విషయంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.